


## కల్లుదుకాణం వద్ద గొడవ.. యువకుడికి గాయాలు

**మర్పల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** మర్పల్లి మండల కేంద్రంలో ఆదివారం ఉదయం కల్లు దుకాణం వద్ద ఇద్దరు యువకుల మధ్య జరిగిన గొడవలో ఓ యువకుడు కల్లు సీసా పగులకొట్టి కడుపులో పొడిసిన సంఘటన చోటుచేసుకుంది, మర్పల్లి యస్ఐ శ్రీధర్‌రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రంలోని ఈడిగి రాజుకు చెందిన కల్లు దుకాణానికి శ్రీశైలం,రాజులూ ఆదివారం ఉదయం కల్లు తాగడానికి వెళ్ళారు ఇద్దరి మద్యన మాట మాట పెరిగి గొడవకు దారి తీయగా రాజు అనే వ్యక్తి కల్లు సీసా పగులకొట్టి శ్రీశైలంఎడమచేతికింద కడుపులో పొడిచాడు.తనకుమారినితో రాజు గొడవ పడగా ఈవిషయమై ఎందుకు గొడవ పడుతున్నారనీ శ్రీశైలం తండ్రి చంద్రయ్య అడుగగా ఈడిగి రాజు, ఈడిగి గోపాల్ అండ చూసుకుని తన కుమారుడిని రాజు పొడిచాడని బాధితుడి తండ్రి ఈ మేరకు మరల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా యస్.ఐ రక్త గాయా లైనా శ్రీశైలంను చికిత్స నిమిత్తం మర్పల్లి ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైనా చికిత్సకోసం సంగారెడ్డి ఆపుపత్రికి తరలించారు. బాధితుడి తండ్రి ఫిర్యాదు మెరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

## పేదలు ధర్నా మరింత ఉధృతం చేయాలి: ఎంపిపి


వంటావార్పులో మహిళలతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న ఎంపిపి సుదర శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లులేని స్థానిక నిరుపేదలకు ఇళ్లు కేటాయిం చకుండా నగరానికి చెందిన వారికి కేటాయించాలని నిర్ణయం తగదని ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లో ఆదివారం ఆయన మహిళలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని స్థానిక పేద మహిళలు ఆందోళన నిర్వహించగా ఆయన మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళలతో కలిసి భోజనం చేసిన అనంతరం మాట్లాడుతూ సా ్థనికులకు న్యాయం జరిగేంత వరకు ఆందోళన మరింత ఉధృతం చేస్తామని ఎంపిపి అన్నారు.

# కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్సీ కసిరెడ్డి

**రెండు మూడు రోజుల్లో కాంగ్రెస్‌పార్టీలోకి!**
**ఢిల్లీ పెద్దల సమక్షంలో చేరిక**
**కసిరెడ్డి వెంట జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్**
**రేవంత్‌రెడ్డితో భేటీ.. చేరికపై స్పష్టత**


టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలుసుకున్న కసిరెడ్డి నారాయణరెడ్డి, తదితరులు

**ఆమనగల్లు, అక్టోబర్01, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామాలు చేస్తున్నట్లు ప్రెస్‌నోట్ విడుదల చేశారు. బీఆర్ఎస్‌లో తగిన గుర్తింపు లేకపోవడం, ప్రజలకు సేవ చేసేందుకు పార్టీలో అవకా శం కనిపించకపోవడంతో ప్రజాభిష్టం మేరకు పార్టీకి, ఎమ్మెల్సీ పదవులకు రాజీనామాలు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్‌పార్టీలో చేరేందుకు రేవంత్‌రెడ్డితో చర్చించారు. కల్వకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరుపున టిక్కెట్టుపై స్పష్టమైన హామీ రావడంతో రెండు మూడు రోజులలో ఢిలీలో ఏఐసీసీ పెద్దల సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. కాగా బీఆర్ఎస్ పార్టీ తరుపున కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి బరిలో నిలిచేందుకు కసిరెడ్డి ఆశపడ్డారు. 2018 ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్టు ఆశించి భంగపడ్డారు. పార్టీ టిక్కెట్టు ఇవ్వకుండా మొండిచేయి చూపించినా బీఆర్ఎస్ నుండి ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి ప్రజాప్రతినిధుల ఎమ్మెల్సీ పదవికి పోటీ చేసి గెలుపొందారు. పదవి కాలం పూర్తి చేసుకున్న కసిరెడ్డి రెండవసారి ఏకగ్రీవంగా ఎమ్మెల్సీ పదవి వరించింది. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న ఆయన 2023 ఎన్నికలలో తప్పకుండా టిక్కెట్టు వస్తుందని ఆశలు పెట్టుకున్నా, మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌కే పార్టీ టిక్కెట్టు కేటాయించింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన నారాయణరెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు గట్టి నిర్ణయం తీసుకున్నారు. పలు దఫాలుగా అధిష్టానం కసిరెడ్డితో చర్చించినా ఆయన నిర్ణయం వెనక్కి తీసుకోలేదు. బీఆర్ఎస్ పార్టీ నుండి ప్రజాప్రతినిధుల ఎమ్మెల్సీగా రెండు పర్యాయాలు ఎన్నికైనారు. కాగా కసిరెడ్డి నారాయణరెడ్డికి కల్వకుర్తి నియోజకవర్గంలో గట్టి పట్టుంది. సిట్టింగ్ ఎమ్మెల్యేకే కల్వకుర్తి టిక్కెట్టు కేటాయించడంతో నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీసింగ్ కూడా కినుకు వహించారు. కసిరెడ్డి బాటలోనే బాలాజీసింగ్, పలువురు ఎంపీపీలు, సర్పంచులు, పార్టీ నాయకులు కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. కాగా కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన ఇద్దరు కీలక నేతలు పార్టీని వీడడంతో బీఆర్ఎస్ పార్టీ ఒక్కసారిగా ఉలిక్కి పడ్డట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

### కల్వకుర్తిలో కారు ఒడిదుడుకులు?

కల్వకుర్తి అధికార పార్టీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వచ్చే ఎన్నికలకు అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్‌కే టిక్కెట్ కేటాయించడంతో పార్టీ నిర్ణయాన్ని తప్పు పడుతూ నియోజకవర్గానికి చెందిన అగ్రనేతలందరూ అక్కను వెళ్ళ గక్కి పార్టీని వీడుతున్నారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్‌లు పార్టీకి గుడ్‌బై చెప్పారు. కసిరెడ్డి, బాలాజీసింగ్‌లు కాంగ్రెస్‌పార్టీలో చేరుతుండగా, చిత్తరంజన్‌దాస్ బీజేపీలో చేరారు. కాగా గత ఎన్నికలలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గెలుపు కోసం పార్టీకి చెందిన నలుగురు నేతలు కీలకంగా పనిచేశారనే వాదన నియోజకవర్గంలో ఉంది. ప్రస్తుతం ఆ నలుగురు పార్టీకీ దూరమయ్యారు. ప్రస్తుతం గోలి శ్రీనివాస్‌రెడ్డి పార్టీలో కొనసాగుతుండగా మిగతా నేతలు మాజీ ఎడ్మ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి అకాల మరణంతో కన్నుమూయగా, కసిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీసింగ్, చిత్తరంజన్‌దాస్‌లు పార్టీని వీడారు. కాగా ఎన్నికల ముందు అగ్రనేతలందరూ పార్టీని వీడడం, వారి వెంట ద్వితీయశ్రేణి నేతలు పార్టీకి దూరం కావడం అధికార పార్టీలో అలజడి సృష్టిస్తున్నది. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ ఎదుర్కుంటున్న తీరు చర్చనీయాంశంగా మారిందంటున్నారు.

# ప్రజల చెంతకే విద్యా, వైద్య సేవలు

**మెడికల్ కాలేజీ శంకుస్థాపన సభలో మంత్రి హరీష్‌రావు**


ఫార్మారోడ్డు ప్రారంభోత్సవంచేసి ప్రజలకు అంకితం చేసిన మంత్రులు, హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి

**కందుకూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** ఇకనుండి గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యంకోసం విద్యకోసం నగరాలకు వెల్లాల్సిన పనిలేదని ముఖ్య మంత్రి కేసిఆర్ పాలనలో ప్రజల చెంతకే విద్యావైద్యం చేరువైందని ఆ ఘణత కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర అర్థిక, వైద్యఆరోగ్యశాఖ మంత్రి టి. హరీష్‌రావు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిదిలొని మీరఖాన్‌పేట గ్రామ పరిదిలో రూ 183 కోట్ల వ్యయంతో నిర్మించే మెడికల కాలేజీ కి స్తానిక శాసనసభ్యులు రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి. సబితాఇంద్రారెడ్డితో కలిసి శంకుస్తాపన చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన భహిరంగ సభలో అయన మాట్లాడుతు మెడికల్ కాలేజీ ఏర్పాటుతో పాటు రూ 300 కోట్ల వ్యయంతో 450 పడకల అసుపత్రిని యేడాదిలోపల పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అనాడు అసుపత్రులలో వైద్య సౌకర్యాలు అరకొరగా ఉండేవని వైద్యులు ఉండేవారు కాదని నేడు ప్రతి ప్రభుత్వ సుపత్రిలో నిష్నాతులైన వైద్యులు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. కందుకూరుకు నాకు దగ్గరి అనుబందం ఉన్నదని అక్రమంలో వైద్య అరోగ్య శాఖ మంత్రిగా ఇక్కడ వైద్యకళాశాలను అసుపత్రిని ఏర్పాటు చేసే అవకాశంరావడం అదృష్టంగా బావిస్తున్నానని అయన ప్రజల హర్షద్వానాల మద్యన పేర్కొన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసే అసుపత్రిలో 150 మంది వైద్యులు ఉంటారని పేర్కొన్నారు. అనాడు ఈ ప్రాంత ప్రజలు హైద్రాబాద్‌లోని ఉస్మానియా అసుపత్రికో అమ్మలు అక్కలు కాన్పుకోసం జెజ్జిర్‌ఖానాకో పోవలసి వచ్చేదని ఇకనుండి అసమస్య ఉండదని ఏరోగమొచ్చినా, అడపడచులు కాన్పుచేయాలన్నా ఇక్కడే అన్ని వసతులు ఉంటాయన్నారు.ఆనాడు చదువుకోవాలంటే ఎంతో వ్యయ ప్రయాసలు పడవలసి వచ్చేదన్నారు. అవకాశాలు లేక ఎందరో ఉన్నత చదువులకు దూరమై మనోవేదన చేందేవారని అందులో మంత్రి సబితాఇంద్రారెడ్డి ఎంపి రంజిత్‌రెడ్డిలు బాదితులేనన్నారు. దానికి కారణం అనాటి పాలకులు ప్రజల అభివృద్దికి ప్రాదాన్యత ఇచ్చేవారు కారని వారికి అధికారం అనుభవించడం మాత్రమేనని దుయ్యబట్టారు. సమైఖ్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని తెలంగాణ ఉద్యమం ప్రారంభం కాగానే కేసిఅర్ వాదనలు విని గత్యంతరం లేక ఆనాటి పాలకులు మరోరెండు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 29 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగిందని వచ్చే యేదాది 8 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి హరీశ్‌రావ్ పేర్కోన్నారు. ఈ సందర్బంగా విద్యాశాఖ మాత్యులు సబితారెడ్డి మాట్లాడుతు ఈ ప్రాంతంపైన ముఖ్య మంత్రి కేసిఆర్ కు, ఆర్థిఖ, వైద్యఆరోగ్య శాఖ మాత్యులు హరీశ్వర్‌రావుకు ఉన్న అవినాభావ సంబందం మరువలేనదనివారి సహకారంద్వారానే మహేశ్వరం నియోజకవర్గం విద్యాహబ్‌గా నిలుస్తుందని, మెట్రోట్రేన్ రానున్నదని విద్యావైద్య రంగాలు ప్రజలు అందుబాటులోకి వచ్చాయని గుర్తుచేశారు. దానికి ఈ ప్రాంత ప్రజల తరఫున ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. వారి రుణం తీర్చుకోవడానికి కెసిఅర్ కు ఈ ప్రాంత ప్రజలు అండగా నిలవాలని కొరారు.ఈ కార్య క్రమంలో స్తానిక సర్పంచ్‌లు జ్యోతిచంద్రశేకర్, సరళపాండు, ఎంపిటిసి కాకి రాములు, జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, గిడ్డంగుల సంస్థ చేర్మెన్ రజిని సాయిచంద్, జిల్లా గ్రంధాల సంస్థ చేర్మెన్ ఎస్ వెంకట్‌రమనారెడ్డి, పట్నం ఎంపిపి కృపేష్, ఎఎంసి చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, వైస్‌ఎంపిపి శమంత ప్రభాకర్‌రెడ్డి,పిఎసిఎస్ వైస్‌చేర్మెన్ విజేందర్‌రెడ్డి, బిఅర్ఎస్ యువనాయకులు కార్తీక్‌రెడ్డి, ఘనేష్‌రెడ్డి, అంజయ్య, బిఅర్ఎస్ నాయకులు జయేదర్, లక్ష్మినర్సింహ్మారెడ్డి, చిత్రసాయిలు, లక్ష్మన్‌నాయక్, అరవింద్‌శర్మ, ఈశ్వర్‌గౌడ్, మేఘనాద్‌రెడ్డి,ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు ఎస్ రాజశేఖర్‌రెడ్డి తోపాటు అయా మండలాల నాయకులు మండల నాయకులు ఎంపిటిసిలు సర్పంచ్‌లు, అయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.

### ముఖ్య మంత్రి కేసిఆర్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి

అభివృద్ధి సంక్షేమమే కేసిఆర్ నాయకత్వంలోని బిఅర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, వైద్యఆరోగ్య శాఖమాత్యులు టి హరీష్ రావు. రాష్ట్ర విద్యాశాఖమా త్యులు పి సబితాఇంద్రారెడ్డి లు పేర్కోన్నారు. ఆదివారం మండల పరిదిలో రూ 146,70 కోట్ల వ్యయంతో నిర్మించిన ఫార్మారోడ్డు, శ్రీశై లం-హైద్రాబాద్ జాతీయరహదారి నుండి మీర్ఖాన్‌పేట పెద్దమ్మ గుడి వరకు 0 పాయింట్‌నుడి 10.37 కిలోమీటర్ల రోడ్డు,రెండు కోట్ల వ్యయంతో కందుకూరు మండల కేంద్రం కొత్తగూడ పరిదిలో ఉన్న జూనియర్‌కాలేజీలో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంబిచారు. ఎంపి రంజిత్‌రెడ్డి, జెడ్పి చైర్పర్సన్ డా అనితాహరినాద్‌రెడ్డి, పట్నం ఎంఎల్‌ఎ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, గ్రంధా లయ సంస్థ చేర్మెన్ సత్తు వెంకట్‌రమణారెడ్డి, జెడ్పిటిసి జంగారెడ్డి, ఎఎంసి చేర్మెన్ ఎస్ సురేందరెడ్డి, సింగిల్‌విండో చేర్మెన్ చంద్రశేఖ ర్, వైస్‌ఎంపిపి శమంత ప్రభాకర్‌రెడ్డి, మండల ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు ఎస్ రాజశేఖర్‌రెడ్డి, బిఅర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, డైరెక్టర్‌లు, నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

### పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ అధ్యక్షు లు లయన్ ఇందూరి శ్రీనివాస్ అన్నారు.స్వచ్ఛత లీగ్ 2.ఒ కార్యక్రమంలో భాగంగా 'ఏక్ తారీఖ్ ఏక్ గంట' శ్రమదాన కార్యక్రమాన్ని అదివారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో 28 స్పెషల్ కంపోసిట్ గ్రూప్ ఎన్ఎస్‌జి బృందంతో కలిసి నిర్వహించారు.అదేవిదంగా ఇబ్రహీంపట్నం ఆర్టిసి బస్ స్టేషన్ ఆవరణలో ఆర్టిసి సిబ్బందితో కలిసి డిఎం నిర్వహిచారు.మండల పరిధిలోని ఆధిబట్ల మున్సిపాలిటీ కొంగర కాలాన్ గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపాలిటీ చైర్‌సర్సెన్ కొత్త ఆర్థికప్రవీణ్ గౌడ్,కమీషనర్ అమరేందర్ రెడ్డిలు తమ సిబ్బందితో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు భహిరంగా ప్రదేశాలల్లో చెత్తను వేయకూడదని సూచించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామని లేదంటే డెంగ్యూ,మలేరియా వంటి తదితర ప్రమాదకరమైన వ్యాదులు వచ్చే ప్రమా దం ఉందదని చెప్పారు.కార్యక్రమంలో ఇబ్రహీం పట్నం లయన్స్ క్లబ్ సెక్రేటరి లయన్ కె.వి రమేష్,ఎన్ఎస్‌జి సిఒల్ సుబాసిన్ మహాపాత్ర, మేజర్ పర్వేంద్, ఇబ్రహీంపట్నం ఆర్టిసి సిబ్బంది ఎస్‌టిఐ వెంకట్, ఏడిసి అంజనేయులు,సత్తయ్య తదితరులున్నారు.

## ఆమనగల్లులో మంత్రి హరీష్‌రావు సుడిగాలి పర్యటన


ఆమనగల్లులో ప్రభుత్వ భవనం పనులకు శంఖుస్థాపన చేస్తున్న మంత్రి హరీశ్‌రావు, చిత్రంలోఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఉన్నారు.

**ఆమనగల్లు, అక్టోబర్01, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆరోగ్యశాఖ, ఆర్థికశాఖ మంత్రివర్యులు తమ్మినేని హరీష్‌రావు ఆదివారం ఆమనగల్లు పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి హరీష్‌రావు 17.50కోట్లతో నిర్మించనున్న ఆమనగల్లు ప్రభుత్వ సిహెచ్‌సి భవన నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. అనంతరం 1.25 కోట్లతో నిర్మించిన మాడల్ శాఖా గ్రంథాలయం నూతన భవనాన్ని ప్రారంభించారు. అలాగే ఆమనగల్లు మున్సిపాలిటీకి టియుఎఫ్‌డిసి నుండి మంజూరైన రూ.10కోట్ల నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన ఆయూశ్ ఛక్ర సంచార వైద్యశాలను ప్రారంభించారు. కాగా కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట్‌లో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ శంఖుస్థాపన కార్యక్రమం పూర్తి చేసుకుని నేరుగా ఆమనగల్లుకు మధ్యాహ్నం వచ్చిన మంత్రి హరీష్‌రావు అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసి కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రానికి బయలుదేరారు. మంత్రి పర్యటన సంధర్భంలో ఆమనగల్లు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ సందడి చేసింది. దారి పొడవున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఆకట్టుకున్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు మంత్రి రాక కొరకు ఆసక్తి ఎదురుచూస్తూ కోలాహలం సృష్టించారు. కాగా మోడల్ గ్రంథాలయం భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి హరీష్‌రావును అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం, ఆశ కార్యకర్తల సంఘం ప్రతినిధులు కలుసుకుని తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటీయు జిల్లా నాయకులు గుమ్మడి కుర్మయ్యతో కలిసి మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానికి జిల్లా, మండల అధికారులు హాజరుకాగా, మంత్రి పర్యటనలో జడ్పీటీసీలు నేనవాత్ అనురాధపత్యానాయక్, ఉప్పల వెంకటేశ్, విజితారెడ్డి, వైస్‌ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, తలకొండపల్లి ఎంపీపీ నిర్మళ శ్రీశైలంగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్త, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు అర్జున్‌రావు,రైతు బంధు సమ న్వయ సమితీ మండల కన్వీనర్ నిట్టనారాయణ, నాయకులు పట్టణ అధ్యక్షుడు పత్యానాయక్, సయ్యద్ ఖలీల్, సోన శ్రీనునాయక్, సరితపంతునాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్, కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య, కోట పెద్దశ్రీను, టి. రామకృష్ణజయరాంనాయక్, దోనాదుల కుమార్, ఎంగలి రమేశ్, రమేశ్‌నాయక్, నిరంజన్‌గౌడ్, పూసలి భాస్కర్, వడ్డె వెంకటేశ్ తదితరులు ఉన్నారు.



గవర్నర్ చేతుల మీదుగా ఆవార్డును అందుకుంటున్న సుజ్ఞాన జ్యోతి

## హేర్ ప్లాంటేషన్‌లో ఉత్తమ సీఈఓగా కొడంగల్ వాసికి అవార్డు

**కొడంగల్,అక్టోబర్ 1ప్రభాతవార్త** వైద్య రంగంలో ప్రతిభ కనబర్చిన కొడంగల్ వాసికి గవర్నర్ చేతుల మీదుగా ఆవార్డు అందుకుంది.వివరాల్లోకి వెళితే..కొడంగల్‌కు చెందిన అరిగె వెంకటత్నం అనురాధ దంపతుల కూతురు ఏ.సుజ్ఞాన జ్యోతి హైద్రాబాద్‌లోని నాగోల్ మెట్రో స్టేషన్ సమీపంలో తనప స్వశక్తితో ఎస్‌జేఎం ఆసుపత్రిని స్థాపించింది.అక్కడకు వచ్చే వారికి తనవంతు సేవలు అందిస్తుంది. ఆసుత్రిలో కాస్మటలజిస్ట్‌గా,ట్రైకాలజిస్ట్‌గా(హేర్ ట్రాన్స్ ప్లాంటెషన్)గా పేరు పొందడం జరిగింది.కాగా ఏషియాటుడే మీడియా అర్గనైజింగ్ వారు ప్రైడ్ అఫ్ నేషన్-2023 ఆవార్డులను అందించారు. హైద్రాబాద్ బేగంపేట్‌లోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో దేశంలోని 5600 క్లినిక్స్‌లను పరిశీలించారు.అందులోఉత్తమ కాస్మటలజిస్ట్,ట్రైకాలజిస్ట్‌గా దేశస్థాయిలో ఒకరికి అందించగా అందులో తెలంగాణా రాష్ట్ర నుంచి కొడంగల్‌కు చెందిన సుజ్ఞాన జ్యోతి గవర్నర్ తమిళ సై సౌందర్యరాజన్ చేతుల మీదుగా ఆవార్డును అందుకుంది.ఈ ఆవార్డులు గ్యాస్ట్రోఎంట్రాలజి, డెర్మటాలజీ, న్యూరాలజీ,సైకాలజీ తదితర విభిన్న రంగాల్లో మొత్తం 35 మందికి అవార్డులు అందించగా అందులో ఆస్మటలజిస్ట్,ట్రాకాలజిస్ట్‌గా సుజ్ఞాన జ్యోతి గవర్నర్ చేతుల మీదుగా ఆవార్డును అందుకుంది. ఈ సందర్బంగా ఆవార్డు గ్రహిత సుజ్ఞాన జ్యోతి మాట్లాడుతు ఆవార్డు లభించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.అంతేగాక పద్మశ్రీ ఆవార్డు గ్రహితులైన డాక్టర్ విజయ్‌గుప్త, పి.హన్మంత్‌లతోపాటు ఈ ఆవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.వైద్య రంగంలో ప్రతిభ కనబర్చిన సుజ్ఞాన జ్యోతి గవర్నర్ చేతుల మీదుగా ఆవార్డు అందుకోవడం పట్ల కొడంగల్ వాసులు హర్షం వక్తం చేశారు.

## సర్వమతాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి: మంత్రి


లాల్‌గడిమలకపేట్‌లో జరిగిన చర్చి వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

**శామీర్‌పేట్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల ప్రజల సంక్షేమానికి పలు పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. శామీర్‌పేట్ మండలం లాల్‌గడిమలక్‌పేట్ గ్రామపరిధిలోని గ్రేట్ గాడ్ ఫెలోషిప్ మినిస్ట్రీస్ చర్చి 24వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా క్రైస్తవ మతపెద్దలు భోధనలు వినిపించి ప్రార్ధణలు చేశారు. యూత్ విభాగం సభ్యులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆకట్టుకున్నాయి. మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమానికి బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, దయ గుణంతో ప్రజలకు సేవలు అందించి సమాజ హితం కోసం పనిచేయాలన్నారు. చర్చి నిర్వాహకులు మంత్రిని శాలువాతో సన్మానించారు. జడ్పీటీసీ సభ్యురాలు అనితలాలయ్య, మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు సుదర్శన్, లాల్‌గడిమలక్‌పేట్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, క్రైస్తవ సంఘాల సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## స్థానికులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలి


వెంకటాపూర్‌లో మహిళలతో కలిసి నిరసనదీక్షలో పాల్గొన్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డితో చర్చిస్తున్న సీఐ అశోక్‌రెడ్డి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** మాగ్రామంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మాకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ వెంకటాపూర్ మహిళలు ఆందోళనకు దిగారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ సమీపంలోని ప్రభుత్వభూమిలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు అర్హులైన స్థానికులకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం స్థానిక మహిళలు నిరసన దీక్ష చేపట్టారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి చేరుకొని మహిళలకు మద్దతు తెలిపి దీక్షలో కూర్చుని ధర్నా చేశారు. పోచారం ఐటీ కారిడార్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి సిబ్బందితో చేరుకొని ధర్నా చేస్తున్న ఎంపిపితో పాటు మహిళలతో చర్చించి దీక్ష విరమింప జేసే ప్రయత్నం చేశారు. ఈసందర్భంగా మహిళలు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో 80 వేల మంది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ధరఖాస్తు చేసుకున్నారని ఇప ్పటి వరకూ అర్హులకు కేటాయించలేదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రభుత్వం ఎన్నికల ముందు తమ అనుకూల వర్గాలకు ఇండ్లు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుందని ఆయన విమరి శ్ంచారు. గులాబి కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మనిమనుషులు, డ్రైవర్లకు డబుల్ ఇండ్లు ఇప్పించేందుకు ఆసక్తి చూపుతున్నారని పేదప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. పోలీసులు అధికారపార్టీ కోసం కాకుండా పేదల కోసం పనిచేయాలని అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు. వెంకటాపూర్‌లో నిర్మించిన డబుల్ ఇండ్లను వంద శాతం స్థానికులకే కేటాయించేంత వరకు పేదల పక్షాన ఉండి పోరాటం చేస్తామని ఎంపిపి పేర్కొన్నారు.

## ఘనంగా వినాయక ఊరేగింపు..నిమజ్జనం

**పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, ప్రజాప్రతినిధులు**

**ఘట్‌కేసర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంతో సమైక్యతను పెంపొందిస్తాయని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో ఆయన పర్యటించి పలు చోట్ల వినాయక ఊరేగింపు కార్యక్రమాలను ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లతో కలిసి మంత్రి ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి ఊరేగింపులను ప్రారంభించారు.కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, కడుపొల్ల మల్లేశ్, షేక్‌జహం గీర్, బేతాల నర్సింగ్‌రావు, కీసరగుట్ట డైరక్టర్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు ఎండి.రహిముద్దిన్, అబ్బగోని మీనాగౌడ్, నాయకులు బర్ల హరిశంకర్, కందాడి శ్రీకాంత్‌రెడ్డి, కందకట్ల మాధవరెడ్డి, పల్లె విజయ్, నజీర్, రాందాస్, రాధాకృష్ణరెడ్డి, యాదగిరి యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


ఘట్‌కేసర్‌లో వినాయక ఊరేగింపులో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర స్‌న్ పావని యాదవ్, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్




దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని పిచ్చిమొక్కలు,వ్యర్థాలను తొలగించి రోడ్లను శుభ్రం చేస్తున్న దృశ్యం

## ఘనంగా స్వచ్ఛతహీ సేవా కార్యక్రమం

**కిసర, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2వ తేదీవరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతహీసేవా కార్యక్రమంలో భాగంగా చైర్‌పర్సన్ శ్రీమతి వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 1 నుంచి 18వార్డుల లో కౌన్సిలర్స్ అధ్యక్షతన డ్వాక్రా గ్రూప్ ఆర్‌పి ఎస్ డ్వాక్రా గ్రూప్ మహిళలు, కాలనీవాసులు మున్సిపల్ సిబ్బందితో కలిసి పిచ్చి మొ క్కలు తొలగించి వ్యర్థాలను మరియు చెత్తను తొలగించడం జరిగింది. పరిసరాల ప్రాంతాలపరిశుభ్రతపై అనారోగ్య సమస్యలు రాకుండా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఎస్‌రాజు మల్లయ్య,వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి,మున్సిపల్ మేనేజర్ ఎ.వెంకటేశం కౌన్సిలర్లు నాను నాయక్, నాగాయిపల్లి సుజాత,కొత్త సురేఖ, వరగంటి వెంకటేష్, మాదిరెడ్డి పావనిరెడ్డి, సంపన్ బోల్ స్వప్న, గోగుల సరిత, ముప్ప శ్రీలత, గురువెల్లి వెంకటరమణ, పాండుల అనురాధ, వసుపతి రమేష్‌గౌడ్, మాదిరెడ్డి, నర్సింహారెడ్డి, మోర మౌనిక, రామారం శ్రీహరిగౌడ్, మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, మున్సిపల్ వార్డు ఆఫీసర్స్, డ్వాక్రా గ్రూప్ ఆర్‌పిఎస్ మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు మరియు కాలనీవా సులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### మారుతినగర్ కాలనీలో..




స్వచ్ఛతహీ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**కిసర, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ గురువేల్లి వెంకటరమణ రావు ఆధ్వర్యంలో మారుతినగర్ కాలనీలో స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా ఏక్ తారీఖ్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, 11వ వార్డు టిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు చిందం మహేందర్, ఉపాధ్యక్షులు మధుసూదర్,విగ్నేష్, తివారి, రమేష్, నరేందర్, సుజాత సరిత, జయ, సుగుణ, లక్ష్మి, యశోద, కాలనీవాసులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్త్ చెకప్ క్యాంప్ విజయవంతం



సిబ్బందికి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

**కిసర, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నాగారం పురపాలక సంఘ సానిటరీ సిబ్బందికి హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించిన చైర్మన్ చంద్రారెడ్డి ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్‌ఎస్ నారారం సానిటరీ సిబ్బందికి ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలకోసం ఆహర్నిశలు కష్టపడుతున్న పురపాలక సిబ్బందికి ఇలాంటి క్యాంపులు నిర్వహించడం వలన వారి ఆరోగ్యం మెరుగవుతుందని అన్నారు. ఈ సందర్భంగా 150 మంది పురపాలక శానిటరీ సిబ్బంది మరియు 20 మంది నాగారం పట్టణ ప్రజలకు పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్‌కుమార్, వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, కార్యాలయ మేనేజర్ చంద్రశేఖర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆపన్‌సభ్యులు లయన్స్ క్లబ్ యాజమాన్యం మరియు సన్‌సీడ్ హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్లు పాల్గొన్నారు.

## నాగారంలో సిసి రోడ్డు పనుల ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

**కిసర, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** నాగారం మున్సిపల్ పరిధిలో 7వ వార్డులో రేణుక ఎల్లమ్మ కాలనీలో 10లక్షల రూపాలయతో సిసిరోడ్డును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ కౌకుట్లచంద్రరెడ్డి,కౌన్సిలర్ సబితా ఆంజనేయులుగౌడ్, కాలనీవాసులు బిక్షపతిగౌడ్, ప్రసాద్, కాలనీవాసులు సాయిశుక్లా కాలనీలో డ్రైనేజీ పనులకు కొబ్బందికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న నూతన గ్రామపంచాయతీ భవనం

### -చక చక సాగుతున్న నిర్మాణ పనులు

**నందిగామ అక్టోబర్1,ప్రభాతవార్త :** నందిగామ మండలం చాకలిధని గుట్ట తండా నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణ పనులు చక చక సాగుతున్నాయి.ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ సహకారంతో సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణ పనులు పూరిత కావచ్చాయి.అత్యాదునిక అధునాతన సౌకర్యాలతో, గ్రామపంచాయతీ కార్యాల గదులను నిర్మించారు.అంతేకాకుండా గ్రామపంచాయతీ ఆవరణలో మహనీయులైన డా.బిఆర్ అంబేద్కర్ ,మహాత్మగాంధీ ,తెలంగాణ తల్లీ విగ్రహాలను మంత్రుల చేతులు మీదుగా ప్రారంభించేందుకు సిద్ధం చేసినట్లు సర్పంచన జెట్టావత్ రాజు నాయక్ తెలిపారు.



భవన నిర్మాణ పనులు చకచక సాగుతున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న చలివేంద్రంపల్లి రాజు

## అందరి అభివృద్ధి ఇందిరమ్మ రాజ్యంతోనే..

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 01,(ప్రభాతవార్త):** అన్ని వర్గాల అభివృద్ధి ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లెడు చౌదరిగూడ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు రాష్ట్రాన్ని పాలిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వల్లన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడం విఫలమైయారని తెలిపారు. బుటకపు మాటలు చెప్పి అధికారంలోని వచ్చిన బీఆర్ఎస్ అభివృద్ధి పూర్తిగా మరిచిందని అన్నారు. రాష్ట్రంలో రైతులు, యువతకు, మహిళలకు ఎలాంటి లబ్ది చేకురలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి ఇప్పటికి గ్రామాల్లో ధర్శణమిస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించించేలా కార్యకర్తలు పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, బీసి సెల్ మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, ఎస్‌టి సెల్ మండల అధ్యక్షుడు చందునాయక్, యుత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేణుగోపాల్, సలీమ్, యాదయ్య, ధామోదర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సమావేశాన్ని బహిష్కరించిన వార్డు సభ్యులు



అవుశాపూర్‌లో పంచాయతీ సమావేశాన్ని బహిష్కరించిన వార్డు సభ్యులు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 1, ప్రభాత వార్త:** మండలంలోని అవుశాపూర్ గ్రామ పంచాయతీ సర్వసభ్య సమావేశాన్ని పలువురు వార్డు సభ్యులు బహిష్కరించినట్లు ఉప సర్పంచ్ అయిలయ్య యాదవ్ తెలిపారు. అవుశాపూర్ గ్రామ పంచాయతి సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ వై. కావేరి అధ్యక్షతన ఆదివారం జరిగింది. పంచాయతీ సమావేశంలో వార్డు సభ్యులు అడిగిన సమస్యలపై కార్యదర్శి స్పందించనందుకు పంచాయతీ సమావేశాన్ని బహిష్కరించినట్లు గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్ తెలిపారు. గ్రామ సమస్యలపై పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించగా దాటవేత ధోరణి ప్రదర్శించిందని తెలిపారు. పంచాయతి ఆదాయ వ్యయాలు లెక్కల విషయమై సభ్యులకు సరియైన సమాచారం ఇవ్వడం లేదని అన్నారు. గ్రామాభివృద్ధి విషయంలో కార్యదర్శి సదరు సభ్యులకు సహకరించడం లేదని తమకు తెలియకుండానే నూతన పంచాయతీ భవనం వద్ద గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల నిరసిస్తూ పంచాయతీ సమావేశాన్ని బహిష్కరించినట్లు గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, వార్డు సభ్యులు కే. వీరేశం, బి. శ్రీనివాస్ గౌడ్, కె. కుశలవ రెడ్డి, కవాడి శిరీషా, కె. దివ్య తదితరులు పంచాయతీ సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలిపార్రు.

## కార్మికుల సమస్యల పరిష్కారం కోసమే సీఐటీయూ




సీఐటీయూ జెండాను ఆవిష్కరిస్తున్న దేవేందర్

**షాబాద్, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** కార్మికుల సమస్యల పరిష్కారం కోసమే సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఐటీయూ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా ఎదిగిందన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం కార్పోరేట్లకు కొమ్ముకాస్తూ కార్మిక వ్యతిరేకిగా మారారని తెలిపారు. కార్మికులకు ఏ సమస్య ఎదురైన సీఐటీయూ ముందుండి పోరాడుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు సత్తయ్య, చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు భాస్కర్, నాయకులు భీమయ్య, కృష్ణ, లక్ష్మయ్య, అర్జున్, రవి, రత్నమ్మ, బాబయ్య, అనంతయ్య, వెంకటయ్య, యాదయ్య, పగులయ్య తదితరులు ఉన్నారు.

## అందరి బంధువు...బాబు గురుస్వామి

### మా కోసం మళ్లీ జన్మించమని భక్తుల వేడుకోలు

### బాబు గురుస్వామి ఆకాల మృతితో తల్లడిల్లిన అయ్యప్ప భక్తులు

**నందిగామ అక్టోబర్1,ప్రభాతవార్త :** హరి హార పుత్రుడు అయ్యప్ప దీక్ష బూని, గురుబ్రహ్మ శ్రీశ్రీ సతీషన్ నాయర్ గురుస్వామి శిష్యుడైన బాబు గురుస్వామి ఉమ్మడి నందిగామ ,కొత్తూరు మండలాలతో పాటు శంషాబాద్ మండల పరిసర ప్రాంతాల్లో ఉన్న అయ్యప్ప భక్తులకు చేసిన సేవలు చిరస్మరణీయమని అయ్యప్ప భక్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు.లోక కళ్యాణం కోసం పుట్టిన అయ్యప్పను నీవే సర్వస్వమని ఆయన పాడిన పాటలు ఇక మూగబోయాయని బాబు భక్తులు జీర్ణించుకోలేకపోతున్నారు.వినాయక నిమజ్జనంలో ఆడి పాడి తిరిగి వస్తున్న క్రమంలో గురుస్వామి బాబు (52) అనుమానాస్పదరీతిలో మృతి చెందారని భక్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు.తండ్రిలా పాలించాడు....దైవ దూతయై భక్తులను రక్షించి తన జీవితాన్ని పూర్తిగా అయ్యప్ప స్వాములకు అంకితం చేశాడు.ఆజ్ఞానమమనే అంధకారాన్ని పారదోల్లేందుకు ఆ అయ్యపై బాబు గురుస్వామిని భూవికి పంపించాడేమో అని భక్తులు విశ్వసిస్తున్నారు.మృదుస్వభావి,ఎల్లప్పుడు నిరాడంబరమైన జీవితం గడిపిన బాబు నేటి తరానికి ఆదర్శమని నందిగామ అయ్యప్ప దేవాలయ కమిటీ సభ్యులు బి. సుదర్శన్ గౌడ్,జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,నవాబ్ పేట రాజశేఖర్, తదితర గురుస్వాములు అన్నారు.ఆజన్మాంతం అయ్యప్ప స్వామికి సేవలందించి దివికేగిన ఆ పవిత్ర పుణ్యమూర్తి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు అయ్యప్పను వేడుకున్నారు.

## సురంగల్ గ్రామానికి వైకుంఠ రథం ప్రధానం

**మొయినాబాద్, అక్టోబర్ 01, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామానికి చెందిన యాలాల మధుకర్ రెడ్డి, సురంగల్ గ్రామానికి వైకుంఠ రథాన్ని దానం చేశారు, ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ, మా తాతగారైన కీర్తిశేషులు యాలాల నారాయణరెడ్డి, సురంగల్ గ్రామానికి పోలీస్ పటేల్‌గా బాధ్యతలు నిర్వహించి సురంగల్ గ్రామానికి సేవలంధించాడని గుర్తుచేశారు, తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో వైకుంఠ దామాలు ఏర్పాటుచేశారని, గతంలో గ్రామాల్లో ఎవరి ఇంట్లో నైనా మరణిస్తే వారియొక్క పోలాల్లో సమాదికార్యాక్రమాలు నిర్వహించేవారని, కాని ఇప్పుడు ప్రతి ఒక్కరు గ్రామంలో ఏవరు మరణించినా వైకుంఠదామాలకు వెల్లాల్సిందేనని, గ్రామానికి వెకుంఠదామాలు దూరంగా ఉండడంతో చాల ఇబ్బందిగా మారిందని గుర్తుచేశారు, మా తాతగారు చేసిన సేవల్లో ఎంతో కోంత చేయాలని బావించి నేను మా తాతగారైన నారాయణరెడ్డి జ్ఞాపకార్ధంగా నా యొక్క సోంత డుబ్బులతో వైకుంఠ రథమును కోనుగోలు చేసి, గ్రామ పంచాయితికి అప్పగించానని అన్నారు, ఈ వైకుంఠ రథము ఏ రాజకీయ ప్రయోజనాల కోసమో, లేదా, మరణించిన తరువాత, కుల, మతా,లింగ విభేదాలు లేకుండా మరణించిన తరువాత ప్రతి ఒక్కరు, ఆ దేవుని సన్నిదిలోనే వెల్తారని గ్రామస్తులంతా స్వర్గపురి వాహనాన్నా ఉపయోగించుకోవాలని అన్నారు. కొంగరి నరసింహరెడ్డి, యాలాల శ్యామ్ రెడ్డి, యాలాల బల్వంత్ రెడ్డి, కోమటి విశ్వనాథం, శేకర్ చారి, మేకల దర్శన్, గ్రామ పంచాయితి సిబ్బంది, కొండేటి శ్రీనివాస్, నమిలిగారి నర్సింహా, తధితరులు పాల్గోన్నారు,



ఆశ వర్కర్లకు మద్దదు తెలుపుతున్న బీఎస్‌పి నాయకులు

## ఆశ వర్కర్లది న్యాయమైన పోరాటం : శ్రీనివాస్

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 1,(ప్రభాతవార్త):** తమ సమస్యలను పరిష్కారం చేయాలని ఆశ వర్కర్లు న్యాయమైన పోరాటం చేస్తున్నారని బీఎస్‌పి నేత దొడ్డి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె ఎడవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు బీఎస్‌పి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె నిర్వహిస్తారని అన్నారు. వారి సమస్యలు పరిష్కరించకపోతే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్‌పి షాద్‌నగర్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ బాలయ్య, మండల అధ్యక్షుడు అనంతయ్య, యాదయ్య, లక్ష్మయ్య, సాయిలు, ఆశ వర్కర్లు పావని, మమత, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం



కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలను వివరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**తలకొండపల్లి అక్టోబర్1,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు సమ న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామంలో గడప, గడపకు పథకాలు ప్రచారంలో భాగంగా సోనాయా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రభాకర్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంబడే పేదలకు కోసం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి ఆంజయ్య,తలకొండపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్ధన్ ,కిసాన్ సెల్ నాయకుడు మెదక్‌పల్లి విష్ణు,గట్టుఇప్పలపల్లి సీనియర్ నాయకుడు డేవిడ్,మెదక్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అవురుచింతల అంజయ్య, రాములు గౌడ్,బోవానయ్య,మీసాల రాములు,వెంకటయ్య,మహిళా కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవు



స్వచ్ఛతా హీ సేవాలో పాల్గొన్న సర్పంచ్ నవ్యానర్సింహ్మారెడ్డి,తదితరులు

**పూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరవని సర్పంచ్ పట్లోళ్ల నవ్యానర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛతా హీ సేవా (ఎస్‌హెచ్‌ఎస్)కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామస్తులతో కలిసి పూడూరు మండల కేంద్రంలోని వివిధ కార్యాలయాలు,కాలనీల్లో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతిఒక్కరు తమ ఇండ్లచుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ నర్సిహ్మారెడ్డి, ఉప సర్పంచ్ రాజేందర్, గ్రామస్తులు మధు,దర్శన్,పలువురు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవాపై అవగాహన ర్యాలీలు



స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచ్ కావేరి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలోని అవుశాపూర్, కొర్రెముల గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదాన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా కొర్రెముల గ్రామంలో సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ ర్యాలీలో పాల్గొని రోడ్లను శుభ్రం చేశారు. అవుశాపూర్‌లో సర్పంచ్ ఏనుగు కావేరి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య క్రమాలు చేపట్టారు. అంతకు ముందు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వై. కావేరి, ఓ. వెంకటేశ్ గౌడ్, కార్యదర్శులు సునీత, కవిత, ఉప సర్పంచ్ అయిలయ్య యాదవ్, వార్డు సభ్యులు కే. వీరేశం, బి.శ్రీనివాస్ గౌడ్, యేరుకల దుర్గారాజు గౌడ్, బాస్కర్, పి. బాబు, డి. ఆంజనేయులు, నాయకులు ఏనుగు మశ్చేందర్‌రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, కోళ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బిఆర్‌ఎస్‌లో చేరికలు

**శామీర్‌పేట్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలం కొల్తూరు గ్రామ బిజెపి, కాంగ్రెస్‌పార్టీల నాయకులు ఆదివారం మంత్రి మల్లారెడ్డి సమక్షంలో అధికారపార్టీలో చేరారు. ఈసందర్భంగా మంత్రి నాయకులకు గులాబి కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌పార్టీలోకి ఆహ్వానించారు. అన్నబోయిన రామకృష్ణ, అన్నబోయిన అశోక్, తాటికొండ మహేశ్, తాళ్ల మహేశ్‌గౌడ్, గుండ్లపల్లి వెంకటేశ్‌గౌడ్, ఉడుతల అంజనేయులు, చెక్కల బాగయ్య, అన్నబోయాన భాస్కర్, వడ్డరి కృష్ణ, కొండ రాములు, బండి మల్లేశ్‌లు పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్‌ఎస్‌పార్టీ ఇంచార్జ్ చామకూర మహేందర్‌రెడ్డి, ఏఎంపీ వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మూడుచింతలపల్లి, శామీర్‌పేట్ మండలాల పార్టీ అధ్యక్షులు మల్లేశ్‌గౌడ్, సుదర్శన్, సొసైటీ డైరక్టర్ బిక్షపతి, ఉపసర్పంచ్ అంజిరెడ్డి, వార్డుసభ్యులు సత్యనారాయణ, భూపాల్‌రెడ్డి, సుధాకర్, మురళీ తదితరులు పాల్గొన్నారు.



కాం గ్రెస్, బిజెపిల నుంచి మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు



ప్రధానమంత్రి మోడీ సభకు బయలుదేరుతూ ఆమనగల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న కమలనాథులు

## కేంద్రంలో, రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే

### బీజేపీ రాష్ట్ర కార్యదర్శ కండె హరిప్రసాద్

**ఆమనగల్లు, అక్టోబర్01, ప్రభాతవార్త:** దేశ, రాష్ట్ర అభివృద్ధి కేవలం బీజేపీ పార్టీకే సాధ్యమని ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అందిస్తున్న సుస్థిర పాలనలో భారతదేశం బలమైన 5వ ఆర్థికదేశంగా విశ్వఖ్యాతి సాధించిందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని భూత్పూర్ ఐటిఐ కళశాలలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొంటున్న పాలమూరు ప్రజాగర్జన బహిరంగ సభకు తరలివెళ్ళుతున్న వాహనాలను కండె హరిప్రసాద్ ప్రారభించారు. పట్టణ సమీపంలోని బీజేపీ కార్యాలయం ఆవరణలో పెద్దసంఖ్యలో ఏర్పాటు చేసిన బస్సులు, కార్లు, డీసీఎం వాహనాలను జెండాఊపి ప్రారంభించారు. అనంతరం రాజీవ్ చౌరస్తా మీదుగా గుర్రంగుట్ట వరకు ర్యాలీ నిర్వహించి అక్కడి నుండి భూత్పూరుకు బయలుదేరారు. వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ అఖండ మెజార్టీ సాధించి ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, నాయకులు గోరటి నర్సింహ్మా, చెక్కాల లక్ష్మణ్, శ్రీకాంత్‌సింగ్, విక్రమ్‌రెడ్డి, బైకని శ్రీశైలంయాదవ్, తల్లోజు విజయ్‌కృష్ణ, దుద్దు కృష్ణ, రవిరాథోడ్, చెన్నకేశవులు, కండెసాయి, మేడిశెట్టి శ్రీధర్, గిరియాదవ్, జంతుక జానయ్య, వరికుప్పల శ్రీను, కెకె శ్రీను, తోట ఆనంద్, పద్మప్రశాంత్, జెజ్జాయిల ఆనంద్, ఎర్రవోలు మహేశ్, చెక్కాల సాయికుమార్ తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీ



ఆమనగల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లీం సోదరులు

**ఆమనగల్లు, అక్టోబర్01, ప్రభాతవార్త:** మిలాద్ ఉన్ నబీ పర్వదినం పురష్కరించుకుని ఆదివారం ఆమనగల్లు పట్టణంలో ముస్లీం సోదరులు భారీ ఊరేగింపు నిర్వహించారు. స్థానిక జామా మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ మాసూమ్ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి సందడి చేశారు. ప్రత్యేక వాహనంలో మజీదు గుమటాన్ని ఏర్పాటు చేసి డీజే సౌండ్ చప్పుళ్ళతో ఊరేగింపు నిర్వహించారు. జామా మజీద్ వద్ద ప్రారంభమైన ర్యాలీ జాతీయ రహదారి మీదుగా పలు వీధుల గుండా చేపట్టి ఆకట్టుకున్నారు. ప్రశాంత వాతావరణంలో ముస్లీం సోదరులు ర్యాలీ నిర్వహించగా, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో సయ్యద్ ఖలీల్, ఫోటోగ్రాఫర్ ఖాదర్, ఖలీల్, ఖాదర్, పాష, జహంగీర్, గౌస్, అలీమ్, కలీమ్, హఫీజ్, అఫ్జల్, రజాక్, అకరం బాబా, ఖురేషి, ఆసీఫ్, అమీర్, పాషానౌ, అహ్మద్, అక్బర్, మూసా, ఫీర్దోస్, అమర్ సోహెల్, సోయద్, మహబూబ్, ఫహాద్, యూసుఫ్,గౌస్, ఆసద్‌ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ఊరూర వాడవాడలా శ్రమదానం సెక్సెస్



నందిగామ మండల కేంద్రంలో స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో పిచ్చి మొక్కలు తోలగిస్తున్న సర్పంచ్ వెంకట్ రెడ్డి

**నందిగామ అక్టోబర్1,ప్రభాతవార్త :** ఇండియన్ స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత హీ సేవ శ్రమధానం కార్యక్రమం నందిగామ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బాల్ రెడ్డి పర్యవేక్షణలో ఊరూర,వాడవాడలా యజ్ఞంలా కోనసాగింది. మండల కేంద్రమైన నందిగామలో సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయ ఆవరణలో పిచ్చి మొక్కలు తోలగిస్తూ చెత్త,చెదారం ఎరవేసి రోడ్లు శుభ్రం చేశారు.డ్రైనేజీలను శుభ్రపర్చడంతో పాటు పరిసరాలను శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లించడం,ప్రభుత్వ పాఠశాలలు, దేవాలయాలు శుభ్రపరిచడం వంటి స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టారు. మండలంలోని ఆయా గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం పూర్తిగా సక్సెస్ అయింది.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,ఆయా శాఖల అధికారులు,పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్,రీజనల్ ఆఫీస్ సైఫాబాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం



స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంక్ సిబ్బంది

**తలకొండపల్లి అక్టోబర్1,ప్రభాతవార్త :** యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా తలకొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మరియు గ్రామ పరిసరాలలో శ్రమధానం చేసి మొక్క లు నాటారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రిజనల్ మేనేజర్ రాజశే ఖర్, మండల యూనియన్ బ్యాంక్ మేనేజర్ విజయ్,సిబ్బంది, సర్పంచ్ లలిత జ్యోతయ్య,పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ ఓటర్లకు సన్మానం

**కొడంగల్,అక్టోబర్ 1ప్రభాతవార్త** ఎన్నికల ప్రకియలో భాగంగా తహశీల్దార్ కార్యాలయంలో సినియర్ సిటిజన్‌లకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఓటరుగా నమోదు-ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్దానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 80 ఏళ్ళు పైబడి న సీనియర్ సిటిజన్‌ఖ ఓటర్లకు పూలమాలలు,శాలువాలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన సీనియర్ సిటిజన్ ఓటర్లకు కొడంగల్,బొంరాస్‌పేట మండలాల తహశీల్దార్‌లు బి.విజయ్‌కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

